ప్రతి ఇంటా సంక్షేమ కాంతులు

● వైఎస్సార్ సీపీ కనిగిరి అభ్యర్థి దద్దాల నారాయణ యాదవ్



ప్రచార ర్యాలీలో దద్దాల నారాయణ యాదవ్, పార్టీ నేతలు

కనిగిరి రూరల్: వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో నవరత్నాల పథకాలతో ప్రతి ఇంట్లో సంక్షేమకాంతులు విరజిల్లుతున్నాయని వైఎస్సార్ సీపీ కనిగిరి అభ్యర్థి డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్ అన్నారు. పట్టణంలోని 19వ వార్డులో శనివారం ఇంటింటికి వైఎస్సార్ సీపీ ఎన్నికల ప్రచారం కార్యక్రమం కౌన్సిలర్ కరీమున్ ఖాశింసా ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ అభ్యర్థి దద్దాల నారాయణ యాదవ్ మాట్లాడుతూ వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలోనే అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా ఉన్నారన్నారు. పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు అందచేసిన ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిదేనన్నారు. అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పరిపాలన అందించారని కొనియాడారు. పీడీసీసీబీ చైర్మన్ వైఎం ప్రసాద్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ పేదవర్గాలకు అండగా వైఎస్సార్ సీపీ ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేసిందన్నారు. సంక్షేమ లబ్ధిదారులంతా రానున్న ఎన్నికల్లో ఫ్యాను గుర్తుకు ఓటేసి, వేయించి విద్యావంతుడు, యువకుడు అయినా దద్దాల నారాయణ యాదవ్‌ను ఎమ్మెల్యేగా, చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిని ఎంపీగా అత్యధిక మెజార్టీతో గెలిపించి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ సీఎం చేయాలని పిలుపునిచ్చారు. తొలుత కౌన్సిలర్ కరీమున్ ఖాశింసా, స్థానిక నాయకులు పార్టీ నియోజకవర్గ అభ్యర్థి దద్దాల నారాయణకు, పార్టీ నేతలకు స్వాగతం పలికి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో దద్దాల నారాయణ సతీమణి దద్దాల మంజు భార్గవి, ఏఎంసీ మాజీ చైర్మన్ వైఎం సరితారెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్లు పులి శాంతి, ఆర్ మాణిక్యరావు, ఎంపీపీ దంతులూరి ప్రకాశం, జెడ్పీటీసీలు మడతల కస్తూరిరెడ్డి, గుంటక తిరుపతిరెడ్డి, వాసవీ సత్ర సముదాయాల జాతీయ అధ్యక్షుడు దేవకి వెంకటేశ్వర్లు, పార్టీ రాష్ట్ర కార్యదర్శులు డాక్టర్ పెరుగు మురళీ, తమ్మినేని సుజాత, బసిరెడ్డి పిచ్చిరెడ్డి, గోవర్ధన్‌రెడ్డి, ఖాశింసా సాహెబ్, పెన్నా ఏడుకొండలు, ఎస్‌కే జిలానీ, చిలకల శివరామిరెడ్డి, ఎస్‌కే ఖాజా, కౌన్సిలర్లు దేవకి సత్యావతి, సయ్యద్ రిజ్వానా ఖాలక్, దేవకి రాజీవ్, బాదం సత్యం, రామిరెడ్డి, తడికమళ్ల వెంకటేశ్వర్లు, రామనబోయిన శ్రీను, పి.అరుణోదశర్, జి.లింకన్, పండ్ల ఖాదర్, చింతం శ్రీను, దాసరి మురళీ, ప్యారీజాన్, బొట్టు శ్రీను, పిల్లి లక్ష్మీనారాయణరెడ్డి, కంటు గురవయ్య, మీరావలి, పట్టణ యూత్ అధ్యక్షుడు డాక్టర్ రసూల్, దాదిరెడ్డి మాలకొండారెడ్డి, మన్సూర్, సయ్యద్ రసూల్, రహిమాన్, నాగూర్‌వలి, నాగూర్‌బీ, భారతి, నాగమణి, షకీలా, దుర్గమ్మ, భాగ్యమ్మ పాల్గొన్నారు.

కనిగిరి రూరల్: మున్సిపాలిటీలోని 11వ వార్డులో చైర్మన్ అబ్దుల్ గఫార్ ఆధ్వర్యంలో ఇంటింటికీ వైఎస్సార్ సీపీ ఎన్నికల ప్రచార కార్యక్రమం నిర్వహించారు. దద్దాల నారాయణ సతీమణి దద్దాల మంజు భార్గవి మాట్లాడుతూ వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో పేద వర్గాల అభ్యున్నతి జరిగిందన్నారు. పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు అందించిన ఘనత సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి దేనన్నారు. మున్సిపల్ చైర్మన్ ఎస్‌కే అబ్దుల్ గఫార్, ఏఎంసీ మాజీ చైర్మన్ వైఎం సరితా ప్రసాద్‌రెడ్డి దద్దాల నారాయణ యాదవ్‌ను ఎమ్మెల్యేగా, చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిని ఎంపీగా అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. వైస్ చైర్మన్లు పులి శాంతి గోవర్ధన్‌రెడ్డి, ఆర్ మాణిక్యరావు, వాసవీ సత్ర సముదాయ జాతీయ అధ్యక్షుడు దేవకి వెంకటేశ్వర్లు, మాజీ ఎంపీటీసీ జీలాని, పార్టీ రాష్ట్ర కార్యదర్శులు బసిరెడ్డి పిచ్చిరెడ్డి, గోవర్ధన్‌రెడ్డి, చింతం శ్రీను, కౌన్సిలర్లు పాల్గొన్నారు. మండలంలోని చల్లగిరిగిల్ల, నందనమారెళ్ల, సీహెచ్ కొత్తపల్లి, పంచాయతీల్లో పార్టీ శ్రేణులతో ఎంపీపీ దంతులూరి ప్రకాశం, జెడ్పీటీసీ కస్తూరిరెడ్డిలు సమావేశం నిర్వహించారు. ఎంపీపీ ప్రకాశం మాట్లాడుతూ పార్టీల కతీతంగా సంక్షేమ పథకాలు అందించిన ఘనత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిదే నన్నారు. జెడ్పీటీసీ మడతల కస్తూరిరెడ్డి మాట్లాడుతూ వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో సచివాలయ వ్యవస్థతో ప్రజల వద్దకే పాలన తెచ్చారని కొనియాడారు. సర్పంచ్ జె.స్వర్ణకుమార్, ఎంపీటీసీ అల్లు నర్సమ్మ, మహేంద్రారెడ్డి, కృష్ణారెడ్డి, వెంకటసుబ్బయ్య, మిట్టా రమేష్‌రెడ్డి, ఇ.ఆదిరెడ్డి, ఎం మాధవరావు, మోషే, వెంకట్రావ్, నర్సయ్య, కోటేశ్వరరావు, వెంకటేశ్వర్లు, శ్రీను, రవి, తిరుపాలు, నారాయణ, మల్లికార్జున ప్రసాద్ పాల్గొన్నారు.



గ్రామాల్లో ప్రచారంలో జెడ్పీటీసీ కస్తూరిరెడ్డి, ఎంపీపీ ప్రకాశం

హనుమంతునిపాడు: మండలంలోని గాయంవారిపల్లి, మహ్మదాపురం గ్రామాల్లో మాజీ ఎంపీపీ గాయం బలరామిరెడ్డి ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించారు. కార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్ యక్కంటి శ్రీనివాసులరెడ్డి, యూత్ అధ్యక్షుడు భవనం క్రిష్టారెడ్డి, శ్యామల సాంబిరెడ్డి, రమణారెడ్డి, శ్రీనివాసులరెడ్డి, మద్ది తిరుపతయ్య, ఆదినారయణరెడ్డి, రాము పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీ విజయానికి కృషి చేయండి



పూణేలో సమావేశంలో మాట్లాడుతున్న రామిరెడ్డి

పామూరు: జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ సీఎం చేసుకునేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని వైఎస్సార్ సీపీ జిల్లా కార్యవర్గ సభ్యుడు కల్లూరి రామిరెడ్డి అన్నారు. పూణేలో నివసిస్తున్న పామూరు మండల వాసులు, పార్టీ నాయకులు, కార్యకర్తలతో శనివారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కల్లూరి రామిరెడ్డి మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఎంపీగా చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, ఎమ్మెల్యేగా డాక్టర్ దద్దాల నారాయణయాదవ్‌లను గెలిపించాలని కోరారు. మండలంలో గతంలో కంటే మెజారిటీ వచ్చేలా కృషి చేయాలని పిలుపునిచ్చారు. బూత్ కమిటీ మండల అధ్యక్షుడు గట్లా విజయభాస్కర్‌రెడ్డి గాజులపల్లి వెంకటేశ్వరరెడ్డి, సుధాకర్‌రెడ్డి, బాల కృష్ణారెడ్డి, మాలెం అంజిరెడ్డి, రమణారెడ్డి, సీహెచ్ వెంకటేశ్వరరెడ్డి, మధు, సైకం శ్రీనివాసరెడ్డి, కొప్పల శ్రీను, ఉడుముల మధుసూదన్‌రెడ్డి, గట్ల గోపాల్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, వి.భాస్కర్‌రెడ్డి, సతీష్‌రెడ్డి, రవికుమార్‌రెడ్డి, చెరుకుల రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

ఈస్టర్ శుభాకాంక్షలు తెలిపిన మంత్రి సురేష్



మంత్రి సురేష్

టంగుటూరు, సింగరాయకొండ (మర్రిపూడి): క్రైస్తవులకు రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి, వైఎస్సార్ సీపీ కొండపి నియోజకవర్గ అసెంబ్లీ అభ్యర్థి డాక్టర్ ఆదిమూలపు సురేష్ శనివారం ఈస్టర్ శుభాకాంక్షలు తెలిపారు. శిలువపై మరణించిన ఏసుక్రీస్తు మరణాన్ని జయించి తిరిగి లేచిన రోజు క్రైస్తవులు భక్తి శ్రద్ధలతో ఈస్టర్ పర్వదినాన్ని జరుపుకుంటారన్నారు.

ఉపాధ్యాయుడు జాలిరెడ్డి సస్పెన్షన్

సింగరాయకొండ (మర్రిపూడి): సింగరాయకొండ మండలం బింగినపల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల (వైసీ)లో ఉపాధ్యాయునిగా పని చేస్తున్న కె. జాలిరెడ్డిని ఎన్నికల కమిషన్ సూచనతో కలెక్టర్ దినేష్‌కుమార్ ఆదేశాలతో డీఈఓ సుభద్ర సస్పెండ్ చేశారు. ఈమేరకు ఎంఈఓ బి. శివన్నారాయణ తెలిపారు. ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించినందుకు సస్పెండ్ చేశారని.. జిల్లా దాటి వెళ్ల కూడదని ఆదేశాలు జారీ అయ్యాయని ఎంఈఓ వివరించారు.

అక్రమంగా మద్యం విక్రయిస్తే కఠిన చర్యలు

టంగుటూరు: అక్రమంగా మద్యం విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్సై నాగేశ్వరరావు హెచ్చరించారు. మండలంలోని కారుమంచి గ్రామానికి చెందిన చల్ల కోటేశ్వరమ్మ అనే మహిళ అక్రమ మద్యం పలు రకాల 180 ఎంఎల్ 38 మద్యం బాటిళ్లు స్వాధీనం చేసుకొని సీజ్ చేశామని ఎస్సై తెలిపారు. ఈ సందర్భంగా ముద్దాయిపై కెసు నమోదు చేసి, దర్యాప్తు చేసి కోర్టులో హాజరు పరచనున్నట్లు ఎస్సై తెలిపారు.

ప్రశాంతంగా ఓటు వినియోగించుకోండి

పీసీపల్లి: సాధారణ ఎన్నికల్లో ప్రజలు ప్రశాంతంగా ఓటుహక్కు వినియోగించుకోవాలని సీఐ వెంకటేశ్వర్లు అన్నారు. మండల పరిధిలోని పెదయిర్లపాడు, పెదఅలవలపాడు గ్రామాల్లో సీఆర్‌పీఎఫ్ పోలీసులతో కలిసి కవాతు నిర్వహించారు. ఎస్సై రమేష్‌బాబు తదితరులు ఉన్నారు.

పామూరు: ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు ప్రజలు సహకరించాలని సీఐ ఎం రామానాయక్ అన్నారు. మండలంలోని బొట్లగూడూరు, మోపాడు గ్రామాల్లో సార్వత్రిక ఎన్నికలపై అవగాహన కల్పిస్తూ పోలీస్, సీఆర్‌పీఎఫ్ బలగాలు కవాతు నిర్వహించారు. సీఐ రామానాయక్ మాట్లాడుతూ ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యే వరకు ఎన్నికల విధుల్లో సీఆర్‌పీఎఫ్ బలగాలు ఉంటాయన్నారు. ఎస్సైలు ఎం సైదుబాబు, బి.ప్రేమ్‌కుమార్‌పాల్గొన్నారు.

10 మద్యం బాటిళ్లు స్వాధీనం

సీఎస్‌పురం(పామూరు): మండలంలోని కంభంపాడులో అక్రమంగా తరలిస్తున్న మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై బి.ప్రేమ్‌కుమార్ తెలిపారు. కంభంపాడులో అక్రమంగా మద్యం తరలిస్తున్నట్లు వచ్చిన సమాచారం మేరకు నిఘా ఉంచగా శ్రీహరి అనే వ్యక్తి 10 బాటిళ్లు తరలిస్తుండగా అరెస్టు చేసి బాటిళ్లను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

వైఎస్సార్ సీపీలోకి 50 ముస్లిం కుటుంబాలు



పార్టీలోకి ఆహ్వానిస్తున్న దద్దాల నారాయణ యాదవ్, పక్కన పార్టీ నేతలు

కనిగిరి రూరల్: పట్టణంలోని 19వ వార్డులో 50 ముస్లిం కుటుంబాలు శనివారం కౌన్సిలర్ కరీమున్ ఖాశింసా ఆధ్వర్యంలో వైఎస్సార్ సీపీ అభ్యర్థి డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్ సమక్షంలో టీడీపీ నుంచి వైఎస్సార్ సీపీలోకి చేరారు. వీరికి దద్దాల నారాయణ యాదవ్ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం స్థానిక కౌన్సిలర్ ఎస్‌కే కరీమున్ ఖాశింసా అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో దద్దాల నారాయణ యాదవ్ మాట్లాడుతూ పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికీ సముచిత స్థానం కల్పిస్తానని చెప్పారు. ముస్లింలకు నాలుగు శాతం రిజర్వేషన్లు కల్పించిన ఘనత దివంగత ముఖ్యమంత్రి వైఎస్సార్‌దేనన్నారు. జగనన్న ప్రభుత్వంలోనే ముస్లింల సంక్షేమం, అభివృద్ధి జరిగిందని వివరించారు. నాల్గు శాతం రిజర్వేషన్‌తో ఎంతో మంది పేద ముస్లింలు విద్యా, ఉద్యోగ, ఉపాధి రంగాల్లో లబ్ధి పొందుతున్నారని గుర్తు చేశారు. త్వరలో జరగనున్న ఎన్నికల్లో ఫ్యాను గుర్తుకు ఓటేసి, వేయించి తనను ఎమ్మెల్యేగా, చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిని ఎంపీగా అత్యధిక మెజార్టీతో గెలిపించి జగనన్నను మళ్లీ సీఎం చేద్దామని పిలుపునిచ్చారు. పార్టీలో చేరిన వారిలో ఎస్‌కే నాయబ్ రసూల్(చినరాజ్), పెద్ద మస్తాన్‌వలి, రఫీ, ముబారక్, నాయబ్ రసూల్(టీస్టాల్), అల్లా బకాష్, యంగ్ స్టార్ బాషా, నజీబ్, రఫీ, పాదిలి రియాజ్, ఆయుబ్, రసూల్, ఎస్‌కే బాబు, ఎస్‌కే గౌస్, బాషా తదితరులు ఉన్నారు. కార్యక్రమంలో పీడీసీసీబీ చైర్మన్ వైఎం ప్రసాద్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ ఎస్‌కే అబ్దుల్ గఫార్, వాసవీ సత్ర సముదాయ జాతీయ అధ్యక్షుడు దేవకి వెంకటేశ్వర్లు, దేవకి సుబ్రహ్మణ్యం, వేమా సత్యం, ఎస్‌కే మస్తాన్‌వలి, జెడ్పీటీసీలు గుంటక తిరుపతిరెడ్డి, మడతల కస్తూరిరెడ్డి, ఎంపీపీ ప్రకాశం, వీరంరెడ్డి బ్రహ్మారెడ్డి, వైస్ చైర్మన్లు పులి శాంతి గోవర్ధన్‌రెడ్డి, ఆర్ మాణిక్యరావు, పార్టీ రాష్ట్ర కార్యదర్శులు డాక్టర్ పెరుగు మురళీ, తమ్మినేని సుజాత, బసిరెడ్డి పిచ్చిరెడ్డి, చింతం శ్రీను, ఎస్‌కే ఖాజా, మందాది కృష్ణారెడ్డి, బాదం సత్యన్నారాయణ, డాక్టర్ రసూల్, ఎస్‌కే ఖాశింసా, తదితరులున్నారు.

తాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు చేపట్టాలి



మాట్లాడుతున్న ఎంపీపీ గంగసాని లక్ష్మి

పామూరు: వేసవి దృష్ట్యా నీటి సమస్య తలెత్తకుండా అధికారులు తగు చర్యలు చేపట్టాలని ఎంపీపీ గంగసాని లక్ష్మి అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శనివారం మండల సమావేశం ఎంపీపీ లక్ష్మి అధ్యక్షతన నిర్వహించారు. ఎంపీటీసీలు యాటా గోవిందమ్మ, షేక్.నాసర్‌బీ, వగ్గంపల్లె ఎంపీటీసీ రెక్కల అనితారెడ్డి మాట్లాడుతూ సాగర్‌నీరు వారంలో ఒక్కరోజే వస్తోందని, నీటి సరఫరా సరిగా లేదని సమావేశం దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై ఎంపీపీ మాట్లాడుతూ సాగర్‌నీరు సరఫరాలో అంతరాయం లేకుండా ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు చర్యలు చేపట్టేలా చూడాలని ఎంపీడీఓకి సూచించారు. చేతి పంపులు మరమ్మతులకు గురయ్యాయని సమావేశం దృష్టికి తీసుకురాగా..పరికరాలు సిద్ధంగా ఉన్నాయని, త్వరితగతిన చేయిస్తామన్నారు. వైస్ ఎంపీపీ గంధం ఏసురత్నం, కోఆప్షన్ షేక్.నాయబ్‌రసూల్, ఎంపీడీఓ పల్లెల పుట్టారెడ్డి, ఏఓ ఊట్ల శ్రీనివాసులు, శ్రీనివాసులు, కంచం రాధ, ఎంపీటీసీలు, సర్పంచులు పాల్గొన్నారు.

మంచి కెరియర్‌తో మంచి భవిష్యత్

జరుగుమల్లి: విద్యార్థులు విద్య కొనసాగించే సమయం లోనే ఏ రంగాన్ని ఎంచుకొని తమ భవిష్యత్‌కు బాటలు వేసుకోవాలో నేర్చుకోవాల్సిన అవసరం ఉందని సమగ్ర శిక్ష, ఒంగోలు ఏఎంఓ ఎం. రమేష్ విద్యార్థులకు తెలిపారు. ఆస్ట్రేలియాలోని మెల్‌బోర్న్ విశ్వ విద్యాలయం వారి సహకారంతో అమలు జరుగుతున్న కెరియర్ ఎడ్యుకేషన్ కార్యక్రమాన్ని జరుగుమల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆయన శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ విద్యార్థులు చదువు కొన సాగించే దశలోనే మంచి కెరియర్‌తో మంచి భవిష్యత్ సాధించు కోవాలన్నారు. 8వ తరగతి గదులలోని డిజిటల్ తరగతులను పరిశీలించారు. ఎనిమిదో తరగతి విద్యార్థులు ఆరు మాడ్యూల్స్ పూర్తి చేసి తయారు చేసిన మై రెజ్యూమ్ ప్రాజెక్టు రిపోర్టులను పరిశీలించారు. కెరియర్ ఎడ్యుకేషన్ నోట్‌బుక్స్ పరిశీలించి, కార్యక్రమ అమలు పరిశీలించారు. సమ్మిళిత విద్య కార్యక్రమంలో రీసోర్సు గది ఏర్పాట్లను ఐటీసీ వారి సహకారంతో ఏర్పాటు చేయవలసిన వసతుల గురించి పలు సూచనలు చేశారు. పాఠశాలలో దివ్యాంగుల విద్యార్థుల నమోదు, టాబ్ వినియోగంపై రికార్డులను పరిశీలించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం. శ్రీనివాసరావు, ప్రత్యేక ఎడ్యుకేషన్ టీచర్ నరశింగరావు పాల్గొన్నారు.

లారీ డ్రైవర్ ఆత్మహత్యాయత్నం

సింగరాయకొండ (మర్రిపూడి): అప్పుగా తీసుకున్న డబ్బులు తిరిగి ఇవ్వడంలేదని.. మనస్తాపంతో పురుగు మందు తాగి లారీ డ్రైవర్ మస్తాన్‌రావు ఆత్మహత్యాయత్నం చేశాడు. ఈ సంఘటన శనివారం ఉదయం సింగరాయకొండ మండల కేంద్రంలో హెచ్‌పీ గ్యాస్ రోడ్డు లోని రమణాచారి కాంప్లెక్స్ సమీపంలో జరిగింది. కందుకూరు మండల కేంద్రంలోని షామీర్‌పాలెంకు చెందిన లారీడ్రైవర్ మస్తాన్‌రావు గత కొంతకాలంగా రమణాచారి కాంప్లెక్స్‌లో అద్దెకు నివాసం ఉంటున్నాడు. ముత్తూట్ ఫైనాన్స్ కంపెనీ సమీపంలో టిఫిన్ సెంటర్ నిర్వహిస్తున్న పద్మావతికి ఇతను రూ. 6 లక్షలు అప్పుగా ఇచ్చాడు. తరువాత తన డబ్బులు ఇవ్వమని మస్తాన్‌రావు అడగ్గా.. తనవద్ద లేవని పద్మావతి చెప్పడంతో డబ్బులు ఇవ్వకపోతే ఆత్మహత్య చేసుకుంటానని తెలిపాడు. అయితే ఆమె నీ ఇష్టం వచ్చినట్లు చేసుకోమని చెప్పింది. దీంతో మస్తాన్‌రావు తన ఇంటిసామగ్రి తీసుకుని వచ్చి పద్మావతి ఇంటిముందు పడేసి పురుగుమందు తాగాడు. 108లో సంఘమిత్ర ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై టి. శ్రీరామ్ వివరించారు.